## 11 నుంచి సదరం క్యాంపులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 8: ఈనెల 11వ తేదీ నుంచి జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డీఆర్డీఏ నర్సింగ్‌రావు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, నూతన, రెన్యూవల్ సదరం సర్టిఫికెట్లు పొందుటకు అక్టోబర్-2023 నెలకుగానూ సదరం క్యాంపులు ఈనెల 5న స్లాట్‌బుక్ చేసుకున్న శారీరక వికలాంగులు ఈనెల 12, 17, 26, 31 తేదీల్లో ఉదయం పది గంటలకు నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినికిడిలోపం, కంటిచూపులోపం గల వికలాంగులకు ఈనెల 11న, మానసిక వికలాంగులకు ఈనెల 9, 16 తేదీల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపునకు స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం హాజరు కావాలని సూచించారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 8: జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికిగానూ నేషనల్ మీన్స్ కం మెరిట్(ఎన్‌ఎంఎంఎస్) స్కాలర్‌షిప్ పొందుటకు ఎంపిక పరీక్షను రాయాలనుకునే విద్యార్థులు ఈనెల 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో గోవిందరాజులు తెలిపారు. సంబంధిత వివరాలు http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఆన్‌లైన్ చేసిన ఫారాలు, సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి ఈనెల 16వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పరీక్షను డిసెంబర్ 10వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు.

## గోలి శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న జీఎస్‌ఆర్ యువసేన నాయకులు

వెల్దండ అక్టోబర్ 8: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద పలువురు బీఆర్‌ఎస్, జీఎస్‌ఆర్ యువసేన నాయకులు, యువకులు పూలమాలలు, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీఎస్‌ఆర్ యువసేన కిరణ్, మల్లేశ్, అరవింద్, అంజి, శ్రీకాంత్, లక్ష్మీకాంత్, శివకుమార్, శివ, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 8: కల్వకుర్తి మున్సిపాలిటీ సిలార్‌పల్లిలో రాంరెడ్డి కుటుంబాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మ న్ ఎడ్మ సత్యం పరామర్శించారు. రాంరెడ్డి అనారోగ్యానికి గురై మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మ న్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. రాంరెడ్డి పార్థీవదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు మాజీ చైర్మన్ శ్రీశైలం, నాయకులు రంగారెడ్డి, సూరి, సిలార్‌పల్లి వాసులు నివాళులర్పించారు.

## నేడు ఆర్టీవో కార్యాలయం ప్రారంభం

కందనూలు, అక్టోబర్ 8: జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి ఆదివారం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొం టున్నట్లు తెలిపారు.మండలంలోని మల్యాపూర్ సమీపం లో అధునాతన వసతులతో నిర్మించిన కా ర్యాలయం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్‌కు సన్మానం

కొల్లాపూర్, అక్టోబర్8: కొల్లాపూర్ మండలం రామ్‌నాయక్‌తండాకు చెందిన దశరథం, లక్ష్మి దంపతుల కుమారుడు రమేష్‌నాయక్ ఇటీవల వెలువడిన ఫలితాల్లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం నార్లాపూర్ ఎంపీటీసీ పాండునాయక్ ఆదివారం ఇంటికి వెళ్లి రమేశ్‌నాయక్‌ను శాలువాతో సత్కరించారు. విధి నిర్వహణలో నిజాయితీగా ఉంటూ, ఉత్తమ సేవలు అందిస్తూ తండాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధి

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

తాడూరు, అక్టోబర్ 8: నియోజకవర్గంలోని యువకుల సహకారంతో అన్నిరంగాల్లో తనవంతుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే మర్రి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలతో పాటు ఎంజేఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన యువకులు మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే మర్రి పనితీరుకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, సర్పంచ్ యాదమ్మ, నాయకులు, శ్రీనివాసులు, గౌరికుమార్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# కేటీఆర్ సభతో కాంగ్రెస్ దిమ్మదిరగడం ఖాయం

- కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్



మాట్లాడుతున్న కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్

వంగూరు, అక్టోబర్ 8: అచ్చంపేటలో ఆదివారం నిర్వహించాల్సిన మంత్రి కేటీఆర్ సభ అనివార్యం కారణాలతో వాయిదా పడడంతో కాంగ్రెస్ చిల్లర విమర్శలు చేస్తుందని, త్వరలో నిర్వహించే కేటీఆర్ సభతో వారి దిమ్మదిరగడం ఖాయమని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని పొల్కంపల్లిలో 60 మంది కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్‌కు వైరల్ ఫీవర్ రావడంతో సభ రద్దు అయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చిల్లర వ్యాఖ్యలు చేసినంత మాత్రాన బీఆర్‌ఎస్‌కు ఒరిగేమి లేదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో తెలంగాణ రైతుల తలరాత మారడం ఖాయమన్నారు. అచ్చంపేటలో త్వరలో నిర్వహించే కేటీఆర్ సభతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు సాయన్న, నిజాముద్దీన్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఫత్తేపూర్ అడవిలో చిరుత సంచారం

నవాబ్‌పేట, అక్టోబర్ 8: మండలంలోని ఫతేపూర్ మైసమ్మ అడవిలో చిరుత సంచరిస్తుందనే ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రివేళ నవాబ్‌పేట మండల కేంద్రం నుంచి జిల్లాకేంద్రానికి ప్రయాణించేవారు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలాసార్లు అటవీ ప్రాంతంలో ప్రయాణికులకు చిరుతలు దర్శనమిచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాగా.. నాలుగైదు రోజుల కిందట తెల్లవారుజామున మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డుకు కూరగాయలు తీసుకెళ్తున్న రైతులకు మైసమ్మ అడవిలో దర్శనమిచ్చింది. చిరుత అడవిలో రోడ్డు దాటుతుండగా ప్రయాణికులు కంట పడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఆదివారం ఉదయం నవాబ్‌పేటకు చెందిన ప్రయాణికుడు సొంత పని నిమిత్తం కారులో వెళ్తుండగా.. తన వాహనం ముందు నుంచి చిరుత రోడ్డు దాటుతుండగా తీసిన ఫొటో వైరల్‌గా మారింది. ఇదిచూసిన ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.

# ఇంధనం ఆదాపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 8:నానాటికి తరిగిపోయే ఇంధన వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇంధన పొదుపుపై ప్రతి విద్యార్థికి అవగాహన తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతోనే భారత విద్యుత్ శాఖ, జాతీయ థర్మల్ విద్యుత్ పవర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో గోవిందరాజులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ తదితర రకాల యాజమాన్య పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.1. పర్యావరణహిత జీవనశైలి, 2.ప్రకృతిని పరిరక్షించి పుడమిని కాపాడుకుందాం' అనే అంశాలపై పెయింటింగ్ ఉంటుందన్నారు. 5, 6, 7 త రగతుల విద్యార్థుల కేటగిరి-ఏకుగాను, 8, 9,10వ త రగతుల విద్యార్థులు కేటగిరి-బికిగాను పాఠశాల స్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అత్యుత్తమైన రెండు పెయింటింగ్‌లను రాష్ట్రస్థాయిలో ఎన్‌టీపీసీ లిమిటెడ్ దక్షిణ ప్రాం తం నోడల్ అధికారి కవాడిగూడ సికింద్రాబాద్ అడ్రస్‌కు అక్టోబర్ 25వ తేదీలోగా పంపించాలని తెలిపారు. విద్యుత్, ఇంధనం ఎంతో విలువైనవని, 36 5 రో జులు వాటిని జాగ్రత్తగా ఎలా వాడుకోవాలో వి ద్యార్థులకు తప్పనిసరిగా సైన్స్ ఉపాధ్యాయులు వివరించాలని డీఈవో కోరారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 9989 921105 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేత

తాడూరు, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు అందజేస్తున్న స్పోర్ట్స్ కిట్‌ను సర్పంచ్ యాదమ్మ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రతి గ్రామంలో ఉన్న యువకులు వివిధ రకాల ఆటలు ఆడుకునేందుకు వాటికి సంబంధించిన స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు వివిధరకాల ఆటలు ఆడుకొని అనంతరం తిరిగి ఇంటికి వెళ్లేటప్పుడు స్పోర్ట్స్ మెటీరియల్‌ను గ్రామసచివాలయంలో అందజేయాలన్నారు. గ్రామానికి వచ్చిన స్పోర్ట్స్ మెటీరియల్‌ను యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చయ్య, కార్యదర్శి పవన్‌కుమార్, యువకులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న సర్పంచ్


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**WANTED**

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.

NT-310345

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794